నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శనివారం 06, ఏప్రిల్ 2024 పేజీలు - 8

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నివాళులర్పించిన కలెక్టర్



నల్గొండ జిల్లా బ్యూరో

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, రాజకీవ వేత్త, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోపలువురు జిల్లా అధికారులు, సిబ్బంది, పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ప్రజలు వడదెబ్బకు గురికాకుండా అవగాహన కల్పించాలి

## జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

నల్గొండ జిల్లా బ్యూరో

రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాలోని ప్రజలు తీవ్రమైన వేడిగాలుల వల్ల వడదెబ్బకు గురికాకుండా పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శుక్రవారం నాడు వేడిమి సంబంధ వ్యాధుల జిల్లా స్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడుతూ గతంలో పోల్చితే ఈ సంవత్సరం నల్గొండ జిల్లాలో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఇప్పుడే 42.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకోని జిల్లా ప్రజలు వడ దెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని, సంవత్సరరం 50 డిగ్కీల వ రకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు సైతం ఉన్నాయని, ఇప్పటివరకు తీవ్రమైన వేడిగాలులకు సంబంధించి ముందు జాగ్రత్త చర్యలకు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజలు ద్రవపదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, కేవలం ఉదయం, సాయంత్రం మాత్రమే బయటికి వెళ్లాలని, వడదెబ్బకు గురైన వారికి ప్రథమ చికిత్సగా హాస్పిటల్స్‌లో ఓఆర్ఎస్ ప్యాకె ట్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వడదెబ్బకు గురికాకుండా చేయవలసిన పనులు, చేయకూడని పనులు అంశాలతో ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ, నేషనల్ హెల్త్ మిషన్ తెలంగాణ సంచాలకుల ద్వారా రూపొందించిన కరపత్రాన్ని, గోడ పత్రికలను ఆవిష్కరించారు. స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ టి. పూర్ణచందర్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవిన్యూ అధికారి రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# మురుగు నీరుతో కాలనీ వాసుల అవస్థ

## వెంటనే అధికారులు స్పందించకపోతే కాలనీ వాసులతో మున్సిపాలిటీని ముట్టడిస్తానన్న స్థానిక కౌన్సిలర్ సంధగళ్ళ విజయ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్: మురుగు నీరుతో కాలనీవాసుల అవస్థ తక్షణమే మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలన్న కౌన్సిలర్ సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్, వివరాల్లోకి వెళితే చౌటుప్పల్ పురపాలక పరిధిలోని 14వ వార్డులో స్థానికంగా ఉన్నటువంటి 16, 17, 18, 20 వార్డులలో మురుగు కాలువలనుండి వస్తున్నటువంటి నీరు 14వ వార్డులో నిలవడంతో స్థానిక ప్రజలు అనారోగ్యాలకు పాల్పడుతున్నారని కౌన్సిలర్ సంధగళ్ళ విజయ సతీష్ గౌడ్, ఆరోపిస్తున్నారు ఎన్నిసార్లు మున్సిపాలిటీలో మొరపెట్టుకున్నా కూడా మున్సిపల్ చైర్మన్, కమిషనర్ నిమ్మకు నీరు అంటకుండా వ్యవహారిస్తున్నారని ఆరోపించారు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజల ఆరోగ్యాలతో పాటు చిన్నపిల్లల ఆరోగ్యాలతో చెలగాటం ఆడడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా వెంటనే అధికారులు స్పందించి మురుగునీరును స్థానిక మల్లికార్జున స్కూలు ముందు ఉన్న నాలాకు కలిపితే కాలనీవాసులు ఊపిరి పీల్చుకుంటారని పేర్కొన్నారు.



# గ్రామాల్లో బెల్ట్ షాపులను నివారించాలి

## అన్యక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూమిని కాపాడాలి
## గ్రామాల్లో నీటి ఎద్దడి సమస్యలు లేకుండా అధికారులు చోరవ తీసుకోవాలి
## చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం





చండూర్ మేజర్ న్యూస్ః చండూరు మండలంలో ప్రభుత్వ భూములు అన్యక్రాంతం అవుతున్నాయని, వాటిని కాపాడాల్సిన బాధ్యత అధికారులకు ఉందని చండూరు జెడ్పిటిసి కర్నాటి వెంకటేశం అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వైస్ ఎంపిపి అవ్వరు గీత అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న రోజులలో వేసవికాలంలో నీట సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత స్పెషల్ ఆఫీసర్లదే అన్నారు. తెరట్‌పల్లి గ్రామంలో కుక్కల బెడద ఉందని రోజుకు ఒక్కరు చొప్పున కుక్కకాటుకు గురవుతున్నారని ఎంపిటీసీ గౌరిగే సత్తయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. కొండాపురంలో వాటన్ మ్యానువల్స్ బిల్లులు ఇవ్వాలని ఎంపీటీసి చేపూరు యాదయ్య సభ దృష్టికి తెచ్చారు. బోడంగిపర్తి, చామలపల్లి, నెర్మట గ్రామాలలో నీటి ఎద్దడి సమస్యలు ఉన్నాయని సభ దృష్టికి ఎంపిటిసి తీసుకొచ్చారు. జెడ్పిటిసి మాట్లాడుతూ నీటి ఎద్దడి ఉన్న గ్రామాలలో రెండు నెలలుగా బోర్ నీళ్లు అందిస్తే గ్రామ పంచాయతీ ద్వారా 8000 చొప్పున చెల్లిస్తారన్నారు. పలు గ్రామాలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్నారు. ఒక క్వార్టర్‌పై అదనంగా 20 నుండి 50 రూపాయలు ముక్కు పిండి వసూలు చేస్తూన్నారని ఎంపిటిసి చేపూరి యాదయ్య సభ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాలలో ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నట్లయితే తమకు ఫిర్యాదు చేస్తే వారిపై కేసు నమోదు చేస్తామని ఆబ్కారి ఎస్సై కొముల నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, సూపరిండెంట్ మురళి మనోహర్, ఎంపీటిసీలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

## ప్రమాదాల నివారణకు వాహన చోదకులు జాగ్రత్తలు పాటించాలి

## జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఐపీఎస్



నల్గొండ జిల్లా బ్యూరో

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వాహన చోదకులు రోడ్డు భద్రతా నియమాలు పాటిస్తూ ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే, స్టేట్ హైవేలపైన యాక్సిడెంట్ ప్రోన్, బ్లాక్ స్పాట్ ఏరియాలను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు నివారించడానిక ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రధనా చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన బారీ కేడ్లను, కీలకమైన కూడళ్ల వద్ద లైటింగ్, స్పీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, బ్లింకింగ్ లైట్స్, బోలర్స్ ఏర్పాటు చేస్తూ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



నల్గొండ జిల్లా బ్యూరో

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యలయంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఇతర పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యస్.బి. డిఎస్పీ రమేష్, ఏ.ఆర్. డిఎస్పీ శ్రీనివాసులు, డిసియర్బి సిఐ సైదులు, ఆర్ఐ సూరప్ప నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

## వట్టికోటి నర్సమ్మ మృతదేహానికి నివాళులర్పించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కోతులారం గ్రామానికి చెందిన పీసీసీ ఓబీసీ రాష్ట్ర కోఆర్డినేటర్ వట్టి కొట్టి శేఖర్ మాతృమూర్తి వట్టికోటి నర్సమ్మ శుక్రవారం తెల్లవారు జామున ఆనారోగ్యముతో మృతి చెందగా విషయయం తెలుసుకున్న భువనగిరి కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి ఛామల కిరణ్ కుమార్ రెడ్డి నర్సమ్మ మృతదేహానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించినారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## దంచి కొడుతున్న ఎండలు

### నిర్మానుష్యమైన రోడ్లు

### రోడ్డుపైన నిలబెడదామంటే చెట్టు లేదాయే, నిల్వ నీడ లేదాయే అంటున్న ప్రజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : రోజురోజుకు ఎండల తీవ్రత ఎక్కువ అవ్వడంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో గత కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డు పక్కన ఉన్న చెట్లతోపాటు, ఇంటి ముందల ఉన్న చెట్లను కూడా నరికి వేశారు. దీంతో వ్యాపారస్తులు, బాటసారులు, వివిధ గ్రామాల నుంచి వచ్చే వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారస్తులు కలుగజేసుకొని మాల్ మార్కెట్లో రోడ్ల పైన కుళాయిలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా వాహనాలకు పార్కింగ్ ఏర్పాటు చేయాలని, వివిధ గ్రామాల నుంచి వచ్చే వ్యాపారస్తులు, ప్రజలు కోరుతున్నారు. ఎండల తీవ్రత పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆపిల్ హాస్పిటల్ ఎండి డాక్టర్ విజయకుమార్ అన్నారు.

## జన జాగరణ సభ గురించి మాట్లాడుతున్న గుమ్మల మోహన్ రెడ్డి

నలగొండ టౌన్, మేజర్‌న్యూస్ : తుక్కుగూడలో రేపు జరిగే కాంగ్రెస్ పార్టీ జన జాతర సందర్భంగా ఈరోజు నల్లగొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో జరిగిన సన్నాక సమావేశంలో మాట్లాడుతున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి.



## జాతర సందర్భంగా వనభోజనాలు చైర్మన్ ఊరె లక్ష్మణ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : గోడకొండ్ల, వీటి.నగర్ కొండ పైన ఉన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా వారం రోజులు ప్రత్యేక పూజలు నిర్వహించారు . జాతర అనంతరం ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరము కూడా ,కొండ వెనకాల ఉన్న లక్ష్మీపతి గార్డెన్లో వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్, ధర్మకర్తలు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి జాతర అయిపోయిన తర్వాత ఈ వనభోజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. ఆలయ ధర్మకర్తలు, వ్యాపారస్తులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సామూహిక వనభోజనాలు ఏర్పాటు చేశారు.

## ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు ఉన్నత విద్యావంతులు ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించినారు. కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద బోయిన అజయ్ కుమార్, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండా రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఓరిగంటి సత్యనారాయణ, ఉప్పుల రాంబాబు, మాచర్ల అనిల్, ముత్యాల వెంకన్న, తడకమల్ల పరుశురాం, ఎస్‌కె.హస్సేన్, ఉప్పుల రామ్ మల్లు, దేవరపు రమేష్, బొంకూరి రమేష్, బొంకూరి రంజిత్, ఎస్.కె మస్తాన్, ఎనగందుల సంజీవ, డేవిడ్, కొండ నాగేశ్వరరావు, ఎస్‌కె.యాకూబ్, పెరమల్లు రమేష్, తదితరులు పాల్గొన్నారు

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

### కాంగ్రెస్ జిల్లా నాయకులు పన్నాల మల్లారెడ్డి



నూతనకల్, మేజర్‌న్యూస్ : భువనగిరి నియోజకవర్గ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయ కులు పన్నాల మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని, చామల కిరణ్ కుమార్ రెడ్డి గత 18 సంవత్సరాల నుండి పార్టీ కోసం పని చేస్తూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ఆదుకున్నాడని, తన కష్టాన్ని గుర్తించే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చిందని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలంతా ఐక్యమత్యంతో పనిచేసి మనకు అండగా ఉండి ఆదుకున్న కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించడానికి కంకణబద్ధులై ఉన్నారని పేర్కొన్నారు.కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుతో పాటు అటు కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఘనంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః ఏఐసిసి సభ్యులు యువ నాయకులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని శుక్రవారం వట్టి ఖమ్మం పహాడ్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జంపాల అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరావత్ వీరన్న నాయక్, మాజీ జెడ్పీటిసి చింతమల్ల రమేష్, మాట్లాడుతూ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ రాజకీయాల్లో మంచి స్థానాన్ని అధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల నాయకులు కాసర్ల లింగారెడ్డి, యక్కపల్లి భిక్షం, వీరబోయిన సైదులు, గోగుల శ్రీను, యల్లపల్లి సుధాకర్, యల్కనర్సి రెడ్డి, వీరబోయిన మహేష్, మట్టపల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉగాది పురస్కారాలు ప్రధానం

మోత్కూర్ మేజర్ న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్‌లో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకొని మోత్కూరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు వివిధ రంగాలకు చెందిన 18 మంది కి ఉగాది పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ మోత్కూరి బ్రహ్మ ఆచార్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోత్కూరి విజయలక్ష్మి స్మృతిలో ఇక నుండి ప్రతి ఉగాదికి ఈ పురస్కారాలు అందజేయ నున్నట్లు చెప్పారు. నిస్వార్థంగా సమాజ సేవ చేస్తున్న వారిని ఎంపిక చేసి ప్రముఖుల చేతుల మీదుగా ఈ ఉగాది పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. సామాజిక సేవా నేస్తం ఉగాది పురస్కారాలు సూరోజు భాస్కరాచారి, మొగుళ్లపల్లి సోమయ్య, పోచం నారాయణ, కోక భిక్షం, అండెం దయాకర్ రెడ్డి, రైతు నేస్తం ఉగాది పురస్కారాలు మన్నె రాములు, బిల్లకంటి గోవర్దన్ రెడ్డి అన్నెపు నర్సింహా, క్రీడా నేస్తం ఉగాది పురస్కారం జే. సుబ్రహ్మణ్య శర్మ, పోలీస్ నేస్తం ఉగాది పురస్కారం కానిస్టేబుల్ సిరసు సురేశ్, ఆధ్యాత్మిక నేస్తం ఉగాది పురస్కారం కాంబోజు మహేందర్, గుండగోని రామచంద్రు గౌడ్, ప్రజా ఆరోగ్య నేస్తం ఉగాది పురస్కారం కూరెళ్ల అలివేలు మంగమ్మ, జిట్టా సైదమ్మ, పారిశుద్య నేస్తం ఉగాది పురస్కారం నల్ల స్వప్న లకు ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. మోత్కూరు నేస్తం-సేవ సమస్తం గా పనిచేస్తున్న ప్రతిభావంతులకు ప్రతి సంవత్సరం గౌరవించుకుంటామని తెలిపారు. ప్రకటన జారీ చేసిన వారిలో ట్రస్ట్ సభ్యులు కోమటి మత్స్యగిరి, అవిశెట్టి అవిలుమల్లు, బయ్యని రాజు, సజ్జనం మహోహర్, చేతరాసి వెంకన్న, పట్టూరి అంజయ్య, ఆనందం, మోత్కూరి రమేష్, మోత్కూరి సురేశ్, మోత్కూరి జయప్రసాద్, పల్లెర్ల ఉదయ్, రాములు ఉన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా వెంకటేష్ గౌడ్



మర్రిగూడ మేజర్‌న్యూస్ః బిజెవై ఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్‌గా మర్రిగూడ మండల కేంద్రానికి చెందిన పందుల వెంకటేష్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ బిజెవైఎం లీగల్ సెల్ కన్వీనర్‌గా తనను నియామకం చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్షులు సేవెల్ల మహేందర్‌కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## తాగునీటి సమస్యలపై ఆరా



తుర్కపల్లి మేజర్ న్యూస్ః తుర్కపల్లి మండల ప్రత్యేక అధికారి శ్యాం సుందర్ మండలంలోని పల్లె పహాడ్, ధర్మారం, పెద్ద తండా, కర్సల గడ్డ తండా గ్రామాలను సందర్శించి తాగునీటి సమస్యలపై గ్రామస్తుతో మాట్లాడటం జరిగింది. రాబోయే రోజులలో నీటి ఎద్దడి ఏర్పడినట్లయితే ఆయా గ్రామాలలో పక్కనే గల రైతుల యొక్క బోర్లను అద్దెకు తీసుకొనుటకు ముందస్తుగా బోరు యజమానులతో మాట్లాడటం జరిగింది. అదేవిధంగా ఆయా గ్రామాలలో గల బోర్లను మరమ్మత్తులు చేసి ఉపయోగంలోనికి తీసుకురావడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎఇఆర్‌డబ్ల్యూస్ ఎంపిఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## శాంతి స్వరూప్‌కు ఘనంగా నివాళ్ళులు అర్పించిన తెలంగాణ జర్నలిస్టు యూనియన్



భువనగిరి మేజర్‌న్యూస్ఃదూరదర్శన్‌లో తెలుగు తొలి న్యూస్ రీడర్ గా పని చేసిన శాంతి స్వరూప్ గుండెపోటుతో మరణించడంతో,యాదాద్రిభువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్షులు శానూర్ బాబా ఆధ్వర్యంలో అయన చిత్ర పటానికి పూలమాలలు వేషి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా శానూర్ బాబా మాటలాడుతు దూరదర్శన్‌లో మొదటి సారిగా తెలుగులో వార్తలు చదివి ఉమ్మడి తెలుగు ప్రజల గుండెలలో స్ధీర స్ధాయిగా నిలిచిన గొప్ప వ్యక్త అని కోనియాడినారు.నేడు అయనను స్పూర్తిగా తీసుకుని ఎంతో మంది న్యూస్ రీడర్స్‌గా ఎదిగినారు.లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమములో యూనియన్ సభ్యులు మహమ్మద్ ఖాజా ఫసియోద్దీన్,జిల్లా కోశాదికారి బైరపాక సీరిల్,గట్టి కొప్పల శ్రీనివాస్ తదిదరులు పాల్గోన్నారు.

## కాంగ్రేస్ పార్టీ జనజాతరను జయప్రదం చేయండి

### – ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి

భువనగిరి మేజర్‌న్యూస్ఃహైద్రాబాద్‌లోని తుక్కుగూడలో కాంగ్రేస్ పార్టీ నిర్వహిస్తున్న జనజాతరను భువనగిరి నియోజక వర్గం నుండి అత్యధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గోని విజయవంతం చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు.రానున్న పార్లమెంట్ ఎన్నికలలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమములో భువనగిరి అసెంబ్లీ కో–ఆర్డినేటర్ శిరిష్ రెడ్డి,భువనగిరి ఎంపిపి నరాల నిర్మాల వెంకటేశ్ యాదవ్,భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కూర వెంకటేశ్,భువనగిరి మాజీ పట్టణ అధ్యక్షులు బీసుకుంట్ల సత్యనారాయణ,ఎలిమినేటి కృష్ణారెడ్డి,శంకర్ తదితరులు పాల్గోన్నారు.



## ఈనెల బిజెపి అవిర్బావ దినోత్సవంను జయప్రదం చేయండి

### – ఉడుత భాస్కర్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఈనెల 6వ తేదిన భారతీయ జనతా పార్టీ ఆవిర్బా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా బిజెపి అధికార ప్రతినిధి నీలం రమేష్,జిల్లా కార్యలయ కార్యదర్శి ఉడుత భాస్కర్ తెల్పారు.ఈ సందర్భంగా వారు మాటలాడుతు జిల్లాలో అన్ని మండలాలలో,మున్సిపాలిటిలలో,గ్రామాలలో నాయకులు,కార్యరక్తలు వారి ఇండ్లపై జెండా ఎగరవేయాలని కోరారు.గత 10 సంవత్సరాలుగా నరేంద్రమోడీ చేస్తున్న అబివృద్ది మరియు సంక్షేమ పధకాలను ప్రజలకు వివరించి,రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభ్యర్ధి బూర నరసయ్యను గెలిపించాలని కోరారు.ప్రతి బూత్‌లో 370 ఓట్లు వచ్చే విదంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమములో మహిళ మోర్చా అధ్యక్షురాలు కస్తూరి మాధూరి,ఎస్సీ మోర్చా అధ్యక్షులు దేవేందర్,జిల్లా ఐటి సెల్ కన్వీనర్ నరేష్,శేఖర్ పాల్గోన్నారు.

## రైతులకు ఇచ్చిన హమీలను నేరవేర్చని కాంగ్రేస్ పార్టీ

## పార్లమెంట్ ఎన్నికలలో బుద్దిచెప్పండి

### – రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేష్



భువనగిరి మేజర్‌న్యూస్ఃగత శాసన సభ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలకు మరియు రైతులకు ఇచ్చిన హమీలను అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్కటి కూడ అమలు చేయడం లేదని బిజెపి రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేష్ అన్నారు.రైతు సత్యాగ్రహ దీక్ష కార్యక్రమమును జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్‌రెడ్డి ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రదాన కార్యదర్శి కాసం వెంకటేష్ పాల్గోని మాటలాడుతు కాంగ్రేస్ పార్టీ శాసన సభ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హమీలలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ,రైతు భరోసా రూ॥15వేలు ఇస్తామని చెప్పి నేటికి ఇవ్వడం లేదని అన్నారు.అధికారంలోకి రాగానే ఇచ్చిన హమీలను అమలు చేయకుండ రైతులను మోసం చేసినదని ఆరోపించినారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రైతులకు రైతు బందు రాకుంటే చెప్పుతో కొట్టండి అని పలికిన మంత్రి మరి రైతు బందు రాని వారిని చూపిస్తే ఆ చెప్పుతో మీరే కొట్టుకుంటారని ప్రశ్నించారు.ఆనంతరం జిల్లా బిజెపి అద్యక్షులు పాశం భాస్కర్ మాటలాడుతు రైతులకు ఇచ్చిన హమీలను అమలు చేయకుంటే రైతులతో కలసి కలెక్టర్ కార్యలయం ముందు,ఎక్కడ పడితే అక్కడ రైతులతో కలసి ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.రాష్ట్ర కిసాన్ ప్రదాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి మాటలాడుతు రైతు కూలీలకు రూ॥12వేలు,కౌలు రైతులకు రూ॥15వేలు,ఎంఎస్‌పి కింద రూ॥500బోనస్ ఎన్నికల ముందు హమీ ఇచ్చి నేటికి అమలు చేయక రైతులను మోసం చేస్తున్నారని తెల్పారు.ఈ సమావేశంలో భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరధ,శివ కుమార్,ఉట్కూరి అశోక్ గౌడ్,పోతంశెట్టి రవిందర్,పడాల శ్రీనివాస్,పట్నం శ్రీనివాస్,తదితరులు పాల్గోన్నారు.

## ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రం ప్రారంభం



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ వాసవీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మషన్ ఉచిత శిక్షణ కేంద్రాన్ని వాసవీ భవన్‌లో క్లబ్ డిస్టిక్ట్ ఆఫీసర్ జగిని ప్రసాద్, పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ ప్రారంభించారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఇమ్మడి అనంత చక్రవర్తి, డాక్టర్ వంగవీటి భరత్ చంద్ర, అఖిల్, భరత్, పి సతీష్, వి ప్రసాద్, శ్రీనివాసరావు, గరిణె శ్రీధర్, పి రాజశేఖర్, జి శ్రీనివాస్, బి రామమ్మూర్తి రేఖా రాణి పాల్గొన్నారు.

### గుడిబండ గ్రామంలో

## అక్రమంగా చెరువు మట్టి తోలకం

### అడ్డుకున్న గ్రామస్తులు










కోదాడ, మేజర్ న్యూస్ : గుడిబండ గ్రామంలో చెరువు మట్టిని ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపించారు. గ్రామస్తులంతా కలిసి ట్రాక్టర్లను అడ్డుకున్నారు. పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తున్నారని వాపోయారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలం కరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం 24,63,333.

# పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగుండాలని,ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

# ఆలయంలో సర్వేషా మేకాదశి లక్ష పుష్పార్చన పూజలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం శుక్రవారం సర్వేషా మేకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో స్వామి అమ్మవారులకు ఘనంగా లక్ష పుష్పార్చన పూజలు ఆలయ ప్రధానార్చకులు, అర్చకులు, సుమారు గంట పాటు, ప్రధాన ఆలయంలోని ఆలయ ముఖమండపంలో లక్ష పుష్పార్చన పూజలు, పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం ఆలయ అర్చకులు చేపట్టారు. వేదపండితుల, వేద మంత్రోచ్ఛారణ చేత, సన్నాయి మేళం నడుమ ఆలయ సంప్రదాయం ప్రకారం ఈ ఉత్సవం శాస్త్రోక్తంగా జరిగింది. లక్ష పుష్పార్చన పూజల్లో పాల్గొన్న భక్తులకు, విశిష్టతను తెలియజేశారు. నిత్య కైంకర్యాలతో మొదలై రాత్రి శనోత్సవంతో ముగిశాయి.



# శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర సందర్భంగా కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : కురుమేడు గ్రామంలోని శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి జాతర, వనవాసం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, కాంగ్రెస్ నాయకులు కేతావత్ కిషన్, ఇస్లావత్ గోవర్ధన్ , దేవాలయ కమిటీ సభ్యులు, పూజారులు తదితరులు ఉన్నారు.

# కాంగ్రేస్ జిల్లా కార్యదర్శిగా లట్టుపల్లి శేఖర్ రెడ్డి ఎన్నిక






డిండి,మేజర్‌న్యూస్; డిండి మండల పరిదిలోని కందుకూర్ గ్రామానికి చేందిన లట్టుపల్లి శేకర్ రెడ్డి కాంగ్రేస్ పార్టి జిల్లా కార్యదర్శిగా ఎన్నికైనట్లు జిల్లా పార్టి అధ్యక్షులు శంకర్ నాయక్ నియామాక పపత్రం అందజేయగా , గురువారం దేవరకొండ ఎమ్మేల్యే నేనావత్ బాలునాయక్ చేతులమీదుగా తీసుకున్నట్లు శేఖర్ రెడి తెలిపారు. ఈ సందర్బంగా శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు , నా ఎన్నికకు సహాకారం అందించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఎమ్మేల్యే బాలునాయక్ ఆదేశాను సారం తుచ్చాతప్పకుండా పార్టి అభివృద్ధి కొరకు పనిచేస్తానని తెలిపారు. ఆయన వెంకట కందుకూర్ గ్రామానికి చేందిన మండబల నాయకులు నల్లవెల్లి దామోదర్ రెడ్డి, కొటయ్య, బుచ్చిరెడ్డి, ఆశోక్ రెడ్డి తదితరులున్నారు.

# శుభాకాంక్షలు వెల్లువ

## ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ మేజర్ న్యూసః దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద ఏర్పాటు చేసిన పీఏపల్లి మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మొనగల శివ జన్మదిన వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ అనంతరం ఇలాంటి జన్మదిన వేడుకలో మరెన్నో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్‌జాల నరసింహా రెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీపీ



మేళ్లచెరువు మేజర్ న్యూసః సూర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురం గ్రామంలో కుంచాల నాగేశ్వర రావు కుమారుల నూతన పంచకట్టు వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించిన మేళ్లచెరువు ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎస్సై రవీందర్ నాయక్





నేరేడుచర్ల మేజర్ న్యూసః నేరేడుచర్ల రాంపురం రోడ్‌లో లక్ష్మీ సాయి సిరి సూపర్ మార్కెట్ ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రంను ప్రారంభించిన ఎస్సై రవీందర్ నాయక్. చలివేంద్రంకు సహకరించిన దాతలు చిగుర్ల నరసయ్య స్వర్ణలత దంపతులు, కుమారుడు సాయిరాజ్, కూతురు శాంతిప్రియ ఆద్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఎవరైన మజ్జిగ పంపిణీ చేయాలనుకుంటే ఒకరోజు ముందుగా యారవ సురేష్ 9949416933 ను సంప్రదించవలెను. ఈ కార్యక్రమంలో చింతమల్ల సైదులు, వేమూరి నారాయణ, అలక సైదిరెడ్డి, సింగిల్ విండ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి, పాండు నాయక్, గజ్జల కోటేశ్వరరావు, గుంజ సురేష్, చందా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువ నీటితో చెరువులు, కుంటలు నింపాలి

## నేరేడుచర్ల అఖిల పక్షాల డిమాండ్

నేరేడుచర్ల మేజర్ న్యూసః సాగర్ ఎడమ కాలువ నీటితో సూర్యాపేట జిల్లాలోని చెరువులు, కుంటలు నింపి తాగునీటి ఎద్దడి లేకుండా చూడాలని నేరడుచర్లలోని అఖిలపక్షం నాయకులు వివిధ కుల సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. తుమ్మల నాగేశ్వర్ రావు అనేక దశాబ్దాలుగా సాగర్ నీళ్లను ఖమ్మంకు తరలించుకుపోతుంటే ఆనాటి ప్రభుత్వాలు చోద్యం చూస్తునే ఉన్నాయని, ఇక్కడి ప్రజలకు పవుపక్షాదులకు నీరు అవసరం ఎంతగానో ఉన్నప్పటికీ జిల్లాకు చెందిన మంత్రులు ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ప్రశ్నించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఎస్పీ నాయకుడు రాపోలు నవీన్ కుమార్, సిపిఎం నాయకులు మర్రి నాగేశ్వర రావు, టిడిపి నాయకులు ఇంజమూరి వెంకటయ్య, జనసేన నాయకుడు సరికొండ నాగేశ్వరరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఎడవెల్లి చంద్రయ్య, ప్రజా సంఘాల నాయకులు కర్రీ సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః నేరడుచర్లలోని అరబండి లక్ష్మీ నారాయణ భవన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మఱ్ఱి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సామాజిక రాజకీయ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక, ఆర్థిక దోపిడి, కుల వివక్షతలపై, రాజకీయ విధానాలపై జీవితాంతం పోరాటం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ధూళిపాల ధనుంజయ నాయుడు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరు మల్లయ్య, టిడిపి మండల అధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఎడవల్లి చంద్రయ్య, గ్రంథాలయ కమిటీ మాజీ చైర్మన్ కరీ సూర్యానారాయణ రెడ్డి, జెడ్పీహెచ్ఎస్ హెచ్ ఎం బట్టు మధు, బిఎస్పీ జిల్లా కన్వీనర్ రాపోలు నవీన్, తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో



అనుముల మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు, రాజకీయ వేత్త, సంఘసంస్కర్త, విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయుడుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, ఓబిసి మండల సెల్ అధ్యక్షుడు పిల్లి ఆంజనేయులు, మాజీ సర్పంచ్ జూపల్లి శీను, తక్కెళపల్లి సైదులు, యూత్ కాంగ్రెస్ అనుముల మండల అధ్యక్షుడు నకరికంటి సైదులు మాదిగ, చిందే లక్ష్మణ్, యేసు రాజు, ఆనంద్, నాసర్ తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను శుక్రవారం మునుగోడు మండల కేంద్రములో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశానికి చేసిన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పెరుమాల్ల ప్రమోద్ కుమార్, జీడిమాడ్ల రవీందర్, జీదిమాడ్ల సునిల్ సులేమాన్, గుంటుక శాంతి కుమార్, పిట్టల కర్నాకర్, నెల్లికంటి రమేష్, దేశెట్టి శ్రీను పాల్గొన్నారు.




**యాదగిరిగుట్ట :** పేద, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పరితపించిన



బాబూ జగ్జీవన్ రామ్ చిరస్మరణీయుడని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. శుక్రవారం గుట్ట పట్టణంలో జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారత ఉప ప్రధాని, కేంద్రమంత్రి హోదాలో విశేష సేవలు అందించారని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్‌లు ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, బూడిద సురేందర్, మాజీ ఎంపీటీసీ సీస కృష్ణ, మాజీ ఉప సర్పంచ్‌లు మిట్ట వెంకటయ్య గౌడ్, కానుగు బాలరాజు గౌడ్, గుండ్లపల్లి భరత్ గౌడ్, దళిత సంఘాల నాయకులు మంద శంకర్ మాదిగ, పాపట్ల నరహరి, కొన్నె వెంకటేష్, మహేందర్, బూడిద జాని, పార్టీల నేతలు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించారు.

**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



ఘనంగా నిర్వహించారు. చింతపల్లి తహిసిల్దార్ ఆఫీస్ లో తహిసిల్దార్ ,పి. విజయ్ కుమార్, అర్. ఐ.యాదయ్య, ప్రశాంత్,,సిబ్బంది పాల్గొన్నారు. భారత స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని, బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను వింజమూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకల్లో పోలే. యాదయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, ఏర్పుల డావలయ్య, పోలె చంద్రశేఖర్, పోలె చిన్న, ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి కోటేష్, ఆరెకంటి విజయకుమార్, పోలే సైదులు, ఏర్పుల అర్జున్, ఏర్పుల మల్లేష్ పాల్గొన్నారు.

**నూతనకల్ :** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి ఉప ప్రధాని



సమసమాజ స్థాపనకు కృషిచేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శశికళ, సూపరిండెంట్ రామ కృష్ణ, మల్లయ్య,వెంకటలక్ష్మి, హరిత, శ్యామల,స్వరూప,నవీన్,మాధవి కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**నలగొండ టౌన్ :** నల్గొండ జిల్లా కేంద్రా ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ జయంతి 116 ఏంటి ఉత్సవాలను ఘనంగా నిర్వహించచడం జరిగిం



ది. రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్ మాట్లాడుతూ దేశ ప్రజలందరూ మాజీ ఉప ప్రధాని 40 సంవత్సరాలుగా పార్లమెంటరీ మెంబర్గా పనిచేసిన గొప్ప వ్యక్తి జీవితాన్ని త్యాగం చేసి దళిత బహుజన పేద వర్గాల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి సైదులు ఎక్స్ కౌన్సిలర్ దుబ్బా అశోక్ సుందర్ మాల మహానాడు జతియ స్టీరింగ్ కమిటీ గాలి సైదులు మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగరాణి సెంట్రల్ కమిటీ మెంబర్ కొండేటి నరేష్ కుమార్ భాషపాక దుర్గయ్య గంట సుమంత్ పున్న వెంకట్ రమేష్ లలిత నవనీత కీర్తి తదితరులు పాల్గొన్నారు.

**చివ్వెంల ః** సామాజిక న్యాయమే ఊపిరిగా అణగారిన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా



ఎన్నో మహోన్నతమైన సేవలందించిన సంస్కరణల యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. ఆయన జీవితాన్ని నేటి యువత స్ఫూర్తి దాయకంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శుక్రవారం సూర్యాపేట కొత్త బస్టాండు వద్ద ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ రెవిన్యూతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, విశిష్ట పార్లమెంటేరియన్, దేశ తొలి కార్మిక శాఖామంత్రి అలాగే ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో మహోన్నతమైన సేవలు అందిచారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లత, అదనపు యస్.పి.ఎం. నాగేశ్వర రావు, సోషల్ వెల్ఫేర్ అధికారిని లత, జిల్లా అధికారులు, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**డిండి ;** బాబు జగజీవన్‌రామ్ 117 వ జయంతి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం



మండల పరిదిలోని మండల పరిషత్ కార్యాలయంలో ఘణంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన చిత్ర పటానికి మండల పరిషత్ అధికారి డ్యానియల్ , ఎమ్‌పిటిసీలు బూషిపాక వెంకటయ్య,ఎ.టి. రాదికకృష్ణ లు పూలమాలలు వేసి ఘనంఘా నివాళులు ఆర్పించారు . అనంతరం వారు మాట్లాడుతు బాబు జగజీవన్‌రామ్ సమాజానికి చేసిన సేవలను కోనియాడారు .ఈ కార్యక్రమంలో డిండి గ్రామ కార్యదర్శి జంగయ్య, సిబ్బంది శివానందం, వెంకటయ్య, రెబిక, సురేష్ తదితరులు పాల్గోన్నారు.

**దేవరకొండ ః** దేవరకొండ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా దగ్గర డాక్టర్ బాబు



జగ్జీవన్ రామ్ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, అనంతరం ఆ మహానుబావుడు సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధానిగా నిరుపేదల కొరకు ఎన్నో సేవలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ సంఘ అధ్యక్షులు వెంకటేష్, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ జాల నర్సింహారెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంసింగ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ జనజాతర సభను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్‌: కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల నగరా మోగించింది. శనివారం నాడు తుక్కుగూడలో జరగబోయే జనజాతర సభను విజయవంతం చేయాలని కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊట్కూరి వేమన్ రెడ్డి తెలిపారు. జాతీయ అగ్ర నాయకులు రాష్ట్ర నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొంటున్న ఈ సభకి దాదాపు 10 లక్షల మందితో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేశారు. కొండమల్లేపల్లి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరడం జరిగింది.

# గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి


## ఎన్ వై నారాయణ



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్‌: మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్మికులు గత అయిదు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికులు భారీ ఎత్తున ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కారోబార్స్, బిల్ కలెక్టర్స్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్‌వై నారయణ మాట్లాడుతూ గ్రామాల్లో మురుగు కాలువలు, పలు వీధులు శుభ్రం చేస్తూన్నామన్నారు. పంచాయతీ కార్మికులు జీతం తీసుకోకుండానే గ్రామాలను శుభ్రం చేస్తున్నారు. గ్రామాల్లో పారిశుద్యం మంచినీటి సరఫరా, వీధి బల్బులు, హరితవనం, పల్లె ప్రకృతి వనం, వైకుంఠ ధామాలలో ప్రజలకు సేవలందిస్తున్నారని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ల సతీష్, అందుగుల ప్రవీణ్, అందుగుల మధు, ధర్మపురం శ్రీను, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ధర్నాలో పాల్గొన్నారు.

ఫోటోః 5 శాలిగౌరారం 01

# బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం



శాలిగౌరారం మేజర్ న్యూస్‌: తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ అధ్యక్షతన నిర్వహించే బిఆర్ఎస్ తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న గౌడ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగారం మండలం ఫణిగిరిలోని ఆనంద్ గార్డెన్స్‌లో శనివారం నిర్వహించే సన్నాహక సమావేశానికి ముఖ్య అథిధులుగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొనవలసిందిగా కోరారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ : రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృాఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృాఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృాఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృాఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృాఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృాఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృాఎద్ధి కోసం కృాఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృాఎష్టిలో టీచర్ అంటే వుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. ప్రత్యేక చట్టం కావాలి దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు



చిలుకూరు మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కందాల గిరిబాబు ఆయన ఫోటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా జెజె నగర్ కాలనీ వద్ద ఆయన విగ్రహానికి వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి ఆయనకు నివాళురల్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆయన స్వాతంత్ర సమరయోధుడు, సంఘం సంస్కర్త, సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం దివంగత నేత బాబు జగ్జీవన్ రామ్ అలుపెరుగని కృషి చేసాడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ నిర్మల, ఈసీ రవి, టెక్నికల్ అసిస్టెంట్, మాధవి, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది, అదేవిధంగా పిఎసిఎస్ చైర్మన్ అలసకాని జనార్ధన్, కొల్లు నరసయ్య, ఎడవల్లి పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.



**మోత్కూర్ :** మున్సిపల్ కార్యాలయం, స్వేరో ఆధ్వర్యంలో వేరువేరుగా శుక్రవారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక చెరువు కట్ట వద్ద ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.శ్రీకాంత్, ఎర్రబెల్లి నర్సయ్య స్వేరో, బహుజన ఉద్యోగులు బోళ్ల హన్మంత్, కూరెళ్ల ఏక స్వామి, మేడి ఆంజనేయులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** స్వాతంత్ర్య సమరయోధుడు,మాజీ ఉప ప్రధాన మంత్రి బాబూ జగ్జీవన్



రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ అన్నారు.బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని మండలకేంద్రంలోని బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత పేదరికంలో జన్మించి అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు.అంటరానితనం,కుల వివక్ష నిర్మూలనకు బాబూ జగ్జీవన్ రామ్ పోరాడారని,దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని పేర్కొన్నారు.జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆదర్శంగా తీపుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోలి నరేందర్,పీఎసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ జెడ్పిటీసీ సందిగారి బస్వయ్య,ఎంపీటీసీ పంజాల వెంకటేష్ గౌడ్,లోకదాసు ఉప్పలయ్య,పొట్ట శరత్,భాస్కర్ రెడ్డి,శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** సమాజంలో చదువుకు దూరం అయిన దుర్భర జీవితాన్ని గడుపుతున్న పీడిత,దళిత,దీన జనుల కోసం శ్రమించిన సంస్కరణల యోధుడు బాబు జగ్జీవన్ రావు అని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.భువనగిరి పట్టణంలోని అయన విగ్రహనికి పూలమాల వేసి మాటలాడుతు సమాజానిక ఎనలేని సేవలు చేసిన మహనీయుడు అని కోనియాడినారు.అయనను నేటి యువత ఆదర్శంగా తీసుకుని,అయన ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. భారతదేశంలో వలసవాదానికి ,సామ్రాజ్య వాదానికి వ్యతిరేఖంగా జరుగుతున్న స్వాతంత్రోద్యమ పోరాటంతో పాటు,కుల నిర్మూలన, సామాజిక, సంస్కరణ ఉద్యమములో కీలకంగా పని చేసినవ్యక్తి అని తెల్పారు.ఈ కార్యక్రమములో భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ కాంగ్రేస్



అద్యక్షులు కూర వెంకటేష్,దొనకొండ రాములు,పిట్టల బాలరాజు,చుక్క వెంకటేశ్,భూక్య సంతోష్ నాయక్,తదితరులు పాల్గోన్నారు.

**భువనగి :** బాబు జగ్జీవన్ రావు జయంతిని పురష్కరించకుని భువనగిరి పట్టణంలోని



బాబు జగ్జీవన్ రావు విగ్రహంనకు పీసీసీ సభ్యులు తంగళ్ళపల్లి కవికుమార్ ఆద్వర్యంలో పూలమాల మాల వేసి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రవి కుమార్ మాటలాడుతు జగ్జీవన్ రావు ఎంతో గొప్ప వ్యక్తి అని కోనియాడినారు. అనయ సేవలను నేటి తరము వారు అచరించాలని కోరారు.ఈ కార్యక్రమములో బుచ్చాల స్వామి,దొనకొండ రాములు,కృష్ణ,పోకల యాదగిరి,తెలంగాణ మాదిగ దండోర ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఆద్యక్షులు మొలుగు లక్ష్మయ్య,మహిళ సీనియర్ నాయకులు గంధమోజు భాగ్యమా,యాట పెంటమ్మ పాల్గోన్నారు.



**భువనగిరి :** డాక్టర్ బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని అయన విగ్రహనికి యాదాద్రిభువనగిరి జిల్లా తెలంగాణ ఎరుకల సంఘం అధ్యక్షులు రాష్ట్ర ఎరుకల నాంచారమ్మ ఉత్సవ కమీటి చైర్మన్ కుతాడి సురేష్ పూలమాల వేసి ఘనంగా నిరాళ్ళులు అర్పించారు.ఈ సందర్బంగా మాటలాడుతు అయన స్వతంత్ర సమరయోధుడు అని, సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షితతో ఆకండ భారతావానికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు అని అన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుచేయాలి

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : రైతులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలుచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి డిమాండ్ చేశారు. పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో రైతు సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. అసంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలుచేసేదాకా తమ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. బీజేపీ నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య, అక్కిరాజు యశ్వంత్, చల్లా శ్రీలతరెడ్డి, సాతులూరి హనుమంతరావు, అంజి యాదవ్, అంబాల నరేష్, కృష్ణ ప్రసాద్, చిట్టిబాబు, దున్నా సతీష్, చిలుకూరి శ్రీనివాస్, పి విజయ్, ఓరుగంటి కిట్టు, వంగాల పిచ్చయ్య, ఓరుగంటి పురుషోత్తం, మునగాల శ్రీను, రవి, రౌతు కళ్యాణ్ పాల్గొన్నారు.



# ఆస్క్ ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

## బల్గూరి స్నేహ దుర్గయ్య





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఆస్క్) ఆధ్వర్యంలో పోటీ పరీక్ష ఉచిత శిక్షణ కేంద్రాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య కోరారు. తమ కేంద్రం ఆధ్వర్యంలో పాలిటెక్నిక్, టీఎస్ఆర్జెసీ పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి అవసరమైన శిక్షణ అందిస్తున్నట్లు వివరించారు. కుడుముల రవి రూ.15 వేలు, కలకొండ వెంకటరత్నం రూ. 5 వేలు ఆస్క్ సంస్థకు విరాళంగా అందజేశారు. కేంద్రం నిర్వాహకులు మాతంగి ప్రభాకర్ రావు మాట్లాడారు. యలమర్తి శౌరి, గంధం బుచ్చారావు, బొడ్డు హుస్సేన్, సీహెచ్ రమేష్, నందిపాటి సైదులు, జొన్నలగడ్డ ప్రసాద్, కిరణ్, దేవుడు, పి వెంకటేశ్వర్లు, ఏ గోపి, కిరణ్ పాల్గొన్నారు.

# వెల్‌కం బోర్డు ఏర్పాటు




కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : వాసవి క్లబ్ విజయం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వెల్‌కం బోర్డును శుక్రవారం ప్రారంభించారు. 104ఏ గవర్నర్ రాచర్ల కమలాకర్, క్యాబినెట్ సెక్రటరీ పబ్బతి వేణుమాధవ్, ట్రెజరర్ కె లక్ష్మయ్య, వంంగవీటి గురుమూర్తి, వంగవీటి రమేష్, వాసవీ క్లబ్ విజయం కోదాడ అధ్యక్షుడు గుండా ప్రవీణ్ కుమార్, యాదా కిరణ్, ఇమ్మడి సతీష్ బాబు, గరిణె శ్రీనివాసరావు, బండారు శ్రీనివాసరావు, జగిని ప్రసాద్, లోకేష్, దుర్గా ప్రసాద్, వంగవీటి నాగరాజు, ప్రసాద్, రంజిత్, దాత ఓరుగంటి నారాయణ ధనలక్ష్మి జ్యువెలరీస్ నిర్వాహకులు ఓరుగంటి వెంకట బ్రహ్మం, రాము, కుమార్, నిఖిల్ పాల్గొన్నారు.

# చుక్కమ్మ పార్ధీవ దేహానికి నివాళులర్పిస్తున్న ధూళిపాళ ధనుంజయ నాయుడు

చిలుకూరు మేజర్ న్యూస్: బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇనుగుర్తి వెంకటరమణచారి మాతృమూర్తి ఇనుగుర్తి చుక్కమ్మ శుక్రవారం స్వర్గస్తులైనానరు. మండలంలోని కట్ట కొమ్ముగూడెం గ్రామంలో వారి పార్ధీవ దేహానికి, బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ కన్వీనర్ ధూళిపాల ధనుంజయ నాయుడు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు నిగిడాల వీరయ్య, బీసీ విద్యార్థి సంఘం నాయకులు కోమరాజు వెంకట్ పాల్గొన్నారు.



# వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్



చివ్వెంల మేజర్ న్యూస్ః ఉష్ణోగ్రతలు నానాటికి పెరుగుతుండడం, ఎండకు తోడు వడగాలులు సైతం వీస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బిఎస్ లత, వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో వడదెబ్బపై పోస్టర్ ఆవిష్కరించారు. వడదెబ్బ బారిన పడితే 108 కు సమాచారం ఇస్తే సిబ్బంది తక్షణమే అక్కడకు చేరుకుంటారని చికిత్స అందిస్తారని, దగ్గరలోని ఆసుపత్రికి తీసుకెళ్తారని తెలిపారు. ప్రతి మండలంలో మెడికల్ ఆఫీసర్, సూపర్‌వైజర్, ఎఎన్ఎంలతో కూడిన టీం ఏర్పాటు చేశామని, వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వారి ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిటిడిఓ శంకర్, డిఎం శర్మ, ఏఓ సుదర్శన్ రెడ్డి, యస్సీ వెల్ఫేర్ అధికారిణి లత, డిపిఆర్ఓ రమేష్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎఫ్ఓ రూపేందర్ సింగ్, సిపిఓ దున్నా శ్యామ్, వూద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కోటచలం, జిల్లా టాస్క్‌ఫోర్స్ బృంద సభ్యులు, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువత ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలి

## తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డా. ఎంఏ కరీం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : యువతి యువకులు వ్యక్తిగత జీవితంలో నిర్దిష్ట ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకొని వృత్తిపర ప్రావీణ్యతతో సాధించాలంటే లక్ష్య నిర్దేశంలో ఎదురయ్యే అవాంతరాలను స్వీయ సాధన పద్దతులు పాటించి ఆత్మ విశ్వాసంతో అధిగమించాలని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. లక్ష్యాన్ని ఏర్పరచుకొని కేవలం కలలు కని తపనతో సరిపెట్టుకోవద్దని వాటికి అనుగుణంగా కసి, కృషి రెండూ ఉంటేనే లక్ష్యాన్ని సులభతరంగా సాధించగలరని ఆయన అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని జలాల్పురం గ్రామంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో మార్కెటింగ్ ఆధారిత ఉపాధి మరియు స్వయం ఉపాధి రంగాలలో నూతన సాంకేతిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందుతున్న యువతీ యువకుల కోసం లక్ష్య సాధనలో మనసు మానసికశక్తి అంశంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మానసిక ఆరోగ్యం పై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్య సాధనలో ప్రామాణిక లక్ష్యాన్ని ఏర్పరచుకునే విధానాలు మరియు అవరోధాలను అధిగమించే పద్ధతులను ప్రయోగాత్మకంగా డేమో రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితంలో ఎన్ని ప్రతికూల పరిస్థితులు ఎదురైనా వాటికి లొంగిపోవద్దని, కుంగిపోవద్దని అన్నారు. ఆత్మవిశ్వాసంతో మానసిక అవరోధాలను అధిగమించేందుకు ఆటో సజేషన్ టెక్నిక్-21 పద్ధతి ద్వారా అంతర్గత శక్తి సామర్థ్యాలను బలపర్చుకునే విధానాలపై శిక్షణ ఇచ్చి మానసిక సమస్యలపై ఆరా తీశారు. క్లిష్టమైన సమయంలో తనను 9440488571 నెంబర్ పై సంప్రదించ వచ్చునని డాక్టర్ కరీం తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సీనియర్ అంతర్జాతీయ స్థాయి మెజీషియన్ రామకృష్ణ ప్రదర్శించిన మ్యాజిక్ షో అత్యంత విజ్ఞాన వినోదంతో అందరిని ఆకట్టుకుంది. అనంతరం డాక్టర్ కరీం ను మరియు మెజిషియన్ రామకృష్ణలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ డైరెక్టర్ టీ.యస్.యస్.ఆర్. సాయిలక్ష్మి, ఫ్యాకల్టీ వసంతరాణి, లలితారాణి, శైలజ, టీ.శ్రీనివాస్, దీప్తి, రాంకిషోర్, యన్.శ్రీనివాస్ రావు, వీ.వెంకటేశ్వర్లు, స్వామి, ఆలితో పాటు టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# సంస్కారానికి సంస్కృతికి రామ్ రాజ్ కాటన్ వస్త్రాలు

## మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి



నలగొండ టౌన్, మేజర్‌న్యూస్ : దేశ సంస్కృతికి సంస్కారానికి రామరాజు కాటన్ వస్త్రాలు అద్దం పడతాయని మున్సిపల్ చైర్మన్ బురి శ్రీనివాస్ రెడ్డి అన్నారు .శుక్రవారం పట్టణంలోని హైదరాబాద్ రోడ్‌లో నూతనంగా ఆధునిక హంగులతో అత్యధిక డిజైన్లతో ఏర్పాటుచేసిన రామ్‌రాజ్ కాటన్ వస్త్రాల షోరూమ్‌ను వైస్ చైర్మన్ రమేష్ గౌడ్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రామరాజు కాటన్ వస్త్రాలను కొనుగోలు చేసి అనంతరం మాట్లాడుతూ రామరాజు కాటన్ వస్త్రాలు నాణ్యతకు మారుపేరని పేరెన్నికగన్న రామరాజు కాటన్ వస్త్రాలు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంచడం అభినందనీయమన్నారు. వివాహాది శుభకార్యాలకు నల్లగొండ పట్టణ ప్రజలు హైదరాబాద్కు వెళ్లకుండా నల్లగొండలోనే కొనుగోలు చేసే షోరూమ్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రామ్ రాజ్ కాటన్ వస్త్రాల షోరూమ్ ను ఆదరించాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మోహన్ రెడ్డిని షోరూమ్ నిర్వాహకులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో షోరూమ్ ఇన్చార్జి రాకేష్, మేనేజర్ మల్లేష్, కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్

నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బక్క హేమ్లా తండా గ్రామానికి చెందిన కేతావత్ వెంకన్న తారమ్మల కూతురి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ శుక్రవారం ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం అధ్యక్షులు గడ్డం నరసింహ, ఆరాధ్య ఫౌండేషన్ ఎస్టీ సెల్ అధ్యక్షులు జయపాల్ నాయక్, రాష్ట్ర సభ్యులు తేజ, యాకయ్య, యాదాద్రి జిల్లా అధ్యక్షులు నరసింహ, యూత్ అధ్యక్షులు కొమ్ము లింగస్వామి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీకాంత్ నాయక్, తుంగతుర్తి మండల ఎస్టీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరు నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు నరసింగ నాయక్, ప్రతాప్, అశోక్, మహేందర్, సాయి, హరికృష్ణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు

## - అక్రమంగా ఇసుక తరలించిన 23 మంది పై కేసు నమోదు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని మునుగోడు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని కొరటికల్ గ్రామ పరిధిలోని పడమటి తాళ్ళకు చెందిన కొంతమంది వ్యక్తులు కొరటికల్ పెద్ద వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలించి జిల్లేపేట చెరువు వద్ద డంపింగ్ చేసి రాత్రి పూట ఇసుకను రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు శుక్రవారం పోలీస్ మరియు రెవెన్యూ సిబ్బందితో వెళ్లి డంపింగ్ చేసిన ఇసుకను సీజ్ చేసి 23 మంది పై కేస్ నమోదు చేసినట్లు ఎస్సై చందా వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. సీజ్ చేసిన ఇసుకను మునుగోడు ఆర్ ఐ నాగరాజు పంచనామా చేసి స్థానిక పంచాయతి కార్యదర్శి వెంకటేశ్వర్లకు అప్పగించినట్లు తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం

## పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

## తన సొంత గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష రూపాయల విరాళం



మునుగోడు, మేజర్‌న్యూస్ : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం అని పిఎసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో తన సొంత గ్రామం అయిన మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సీసీ కెమరాల ఏర్పాటు కొరకు తన వంతుగా సహాయంగా లక్ష రూపాయలు విరాళంగా అందజేసినారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల గ్రామస్తులు సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం అందజేసిన డీసీసీబీ డైరెక్టర్ పిఏసిఎస్ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కల్వకుంట్ల గ్రామం మాజీ ఉపసర్పంచ్ కుంభం యాదగిరి రెడ్డి, జక్కల వారి గూడెం మాజీ సర్పంచ్ జక్కలు శ్రీను యాదవ్, సింగారం గ్రామ శాఖ అద్యక్షులు కుంభం చెన్నారెడ్డి, మునుగోడు యువజన కాంగ్రెస్ నాయకులు మేకల ప్రమోద్ రెడ్డి, పాల్వాయి జితేందర్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేశ్వర్లు, బోయపర్తి ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.